శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఢిల్లీకి వెళ్లిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

- జాతీయ స్థాయిలో నెల్లూరు జిల్లాకు అరుదైన గౌరవం
- నీటి సంరక్షణలో నెల్లూరు జిల్లాకుజల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయ అవార్డు
- నేడు ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్ అందుకోనున్న జిల్లా కలెక్టర్ శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 17, ప్రభాతవార్త** నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభకనబర్చిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 నేషనల్ అవార్డు లభించింది. నవంబర్ 18న న్యూ ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు జాతి స్థాయి అవార్డు సోమవారం నెల్లూరు నుండి జిల్లా కలెక్టర్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 6596 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.600 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 150, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.980 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# నెల్లూరులో ప్రధాన సమస్యలపై మంత్రి నారాయణ ఫోకస్

- హామీ ఇచ్చిన గంటల వ్యవధిలోని ప్రధాన సమస్యలకు పరిష్కార మార్గం
- సండే మార్కెట్ వద్ద రోడ్డు పనులకు శంకుస్థాపన
- ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం
- ఇచ్చిన ప్రతి హామీని సకాలంలో నెరవేరుస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర పురపాలకపట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ





**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరులో ప్రధాన సమస్యలపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో హామీ ఇచ్చిన గంటల వ్యవధిలోనే సమస్యల పరిష్కారానికి మంత్రి కార్యచరణ చేపట్టారు. నెల్లూరు సండే మార్కెట్లో వర్షాలు వచ్చిన సమయంలో నెలకొంటున్న తీవ్ర ఇబ్బందికి పరిష్కార మార్గం చూపారు. సండే మార్కెట్ వద్ద రోడ్డు పనులకు మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. అలాగే ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద కోటి ఎందు లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభింపచేశారు. శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రి నారాయణ కు స్థానిక టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి నారాయణ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఆత్మకూరు బాస్టండ్ అండర్ బ్రిడ్జి రోడ్డు వద్ద నెలకొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులకు శంకుస్థాపన చేశామన్నారు. 44 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్ 31వ తేదీన ఈ రోడ్డును ప్రారంభిస్తామని తెలియజేశారు. రద్దీ ప్రాంతం కావటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వన్ సైడ్ రోడ్డు పనులు తొలి విడతగా చేపట్టామన్నారు. మరో కోటి రూపాయలతో డిసెంబర్ 31న రెండో సైడ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఫిబ్రవరి 15న రోడ్డును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా సండే మార్కెట్లో వర్షాల సమయంలో నెలకొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సండే మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే ఈ రోజు పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాలువలపై ఆక్రమణదారులు సహకరిస్తే పూడిక తీయించి వర్షపు నీరు సజావుగా వెళ్లే విధంగా చేస్తామన్నారు. తద్వారా సండే మార్కెట్లో మరోసారి వర్షపు నీరు నిలిచే అవకాశం ఉండదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరులో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 45వ డివిజన్ అధ్యక్షులు సుజనా కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి, కో క్లస్టర్ రవి, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీకాంత్, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోపు అర్జీల పరిష్కారం

- అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి
- పరిష్కార వేదికకు 453 అర్జీలు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు ఆదేశాలు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 17, ప్రభాతవార్త** పలు సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డిఆర్ డిఏ పీడీ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యాలైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతో పాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**పరిష్కార వేదికకు 453 ఫిర్యాదులు..**

సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 453 ఫిర్యాదులు అందాయని అందులో అధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 155, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించి 29, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 30,పంచాయతీ రాజ్ 47,పోలీస్ శాఖకుసంబంధించి101మిగతావి ఉన్నాయన్నారు.

# సీఎం పాలనాదక్షతతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

- రెండు రోజుల్లోనే 613 ఒప్పందాలు, రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన
- 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు
సీఐఐ సమ్మిట్ విజయవంతంతో ఏపీ వైపు ప్రపంచం చూపు
- జిల్లాలో ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులు నాడు గత పాలకుల నిర్లక్ష్యంతో పారిశ్రామిక తిరోగమనం
- నేడు పరిశ్రమల రాకతో రాష్ట్రం, జిల్లా సమగ్రాభివృద్ధి
- ప్రజల తరపున సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనా దక్షతతో సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఐఐ సమ్మిట్ విజయవంతం కావడంపై సోమవారం నెల్లూరులోని తమ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మినిస్టర్ నారా లోకేష్ కృషితో సీఐఐ సమావేశం ద్వారా సాధించిన ప్రగతిని, పెట్టుబడులను, జిల్లాకు వస్తున్న కంపెనీలు తదితరాలను వివరించారు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ**

దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులతో నిరంతరం జరిపిన సంప్రదింపులతో ఇది సాధ్యమై oదన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో ఏపీ మళ్లీ దేశంలోనే నెంబర్ వన్ అవుతోందని చెప్పారు. ప్రభుత్వం తొలుత 8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తే అంతకుమించి 13.25 లక్షల కోట్లు రావడం గొప్ప విషయమన్నారు. వీటి ద్వారా దాదాపు 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పేపర్లపై కాకుండా భూమిపై శంకుస్థాపనలు చేసి పూర్తి చేసేలా కంపెనీలను ఫాలోఅప్ చేసి ఏర్పాటు చేస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు.

❖ అలాగే జిల్లా స్థాయిలో 6,815 కోట్ల పెట్టుబడుల ద్వారా 4800 మందికి ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. జిల్లాలో జేఎం బాక్సీ గ్రూప్ సంస్థ 3 వేల కోట్లతో మెరైన్ సర్వీస్, లాజిస్టిక్, పోర్ట్ బేస్డ్ కంపెనీ ఏర్పాటు అవుతుందని చెప్పారు. దీని ద్వారా 3 వేల మందికి ఉద్యోగాలు రానాన్నుయని చెప్పారు. 2,200 కోట్లతో ఇండో సోల్ కంపెనీ ఏర్పాటు కానుండగా 500 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఐటీ, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కంపెనీ ఆర్‌సీఆర్‌టీ 1615 కోట్లు పెట్టుబ డులు పెట్టనుందని, దీని ద్వారా 1300 మంది ఉద్యోగాలు పొందుతారని వెల్లడించారు. త్వరలోనే గ్లాస్ తయారీ కంపెనీలు రాబోతు న్నాయన్నారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన పరిశ్రమలు ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, లూలూ, బిఆర్ షెట్టి గ్రూప్ టైటాన్ వంటివి తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయంటే అది చంద్రబాబు పాలనా నైపుణ్యమని చెప్పారు. 2029 నాటికి రాష్ట్రం దేశంలోనే తొలిస్థానంలో ఉండేలా అభివృద్ధి చేయనున్నారని చెప్పారు.

❖ మిగతా రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఉంటే.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నారని వివరించారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని, జిల్లాను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందరి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ..**

గత 17 నెలలుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, ఈ పెట్టుబడుల ప్రవాహాన్ని చూస్తుంటే ఇది సరికొత్త ఆంధ్రప్రదేశ్ అని నమ్మకం కలుగుతోందన్నారు. అనుభవం, అడ్మినిస్ట్రేషన్‌కు ఇది నిదర్శనమని చెప్పారు. పెట్టుబడులపై వైసీపీ నాయకులు లేనిపోని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అయినా కూడా పెట్టుబడిదారులు వెనక్కి తగ్గకుండా భారీగా తరలివచ్చారన్నారు. కేవలం ఒక ప్రాంతానికే ప్రాధాన్యం ఇవ్వకుండా మూడు ప్రాంతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ కంపెనీలను తీసుకువచ్చారని ఆమె స్పష్టం చేశారు. ఇంత భారీ స్పందన ఊహించలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ 20 లక్షల ఉద్యోగాలు సాధించేందుకు చేరువలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వం పేపర్‌పై పెట్టుబడులు చూపిస్తే.. కూటమి ప్రభుత్వం వాస్తవ పెట్టుబడులు చూపుతోందని అన్నారు.

❖ ఇది మంచి ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమన్నారు. అన్యాయం, అక్రమాలు లేకుండా పాలన సాగిస్తున్నారని చెప్పారు. రైతుల కోసం ఈ నెలలోనే రెండో విడత అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ యోజన నిధులు జమ కానున్నాయని చెప్పారు. అభివృద్ధిలో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. కోవూరు నియోజకవర్గం లో కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా పనిచేస్తున్నామన్నారు. నియోజక వర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ వీరేంద్ర నాయుడు, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, టీడీపీ నాయకులు వంశీరెడ్డి, ఇందుకూరుపేట మండలపార్టీ అధ్యక్షులు పవన్‌కుమార్‌రెడ్డి, కే.వి శేషయ్య, శ్యాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువులోపు అన్ని సమస్యలకు పరిష్కారాలను అందించాలి డిప్యూటీ కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పాల్గొని అర్జీ దారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నిర్దేశించిన గడువులోపు అన్ని సమస్యలకు పరిష్కారాలను అందించాలని, పునరావృ తం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగం అధికారులను డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా టిడ్కో హౌసింగ్-16, టౌన్ ప్లానింగ్-7, రెవెన్యూ-11, ఇంజనీరింగ్-7, పబ్లిక్ హెల్త్-7, పెన్షన్-1, మొత్తం 49 వినతులను డిప్యూటీ కమిషనర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శేషగిరిరావు, ఏ.సీ.పి మురళి, మేనేజర్ రాజేశ్వరి, అనే విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ గణపతి ఆలయాన్ని దర్శించిన టిడ్కోచైర్మన్ వేములపాటి



**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక 45వ డివిజన్ పరిధిలోని జేమ్స్‌గార్డెన్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ విజయ గణపతి ఆలయాన్ని రాష్ట్ర టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ జాతీయమీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ దర్శించారు. అనంతరం స్వామి వారిని ధర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేములపాటి మాట్లాడుతు శ్రీ విజయగణపతి ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని నూతనంగా నిర్మించటం సంతోషంగా ఉందన్నారు. స్వామివారిని దర్శించిన తరువాత ప్రశాంతంగా ఉందని, త్వరిత గతిన ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఆలయ నిర్మాణంలో తాను కూడా భాగస్వాములను అవుతానని, నిర్మాణంలో ఎదైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు తన వంతు కృషిచేస్తామన్నారు. త్వరలోనే కుటుంబ సమేతంగా ఈ ఆలయాన్ని దర్శిస్తానని పేర్కొన్నారు. ట్రస్టు సభ్యులు, జనసేన నేత నూనెమల్లిఖార్జునయాదవ్, సుధామాదవ్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు



**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త - విద్య :** నగరంలోని స్థానిక దర్గామిట్ట లో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు సతీసమేతం గా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, స్వాములు దేవాదాయశ్ కమీషనరు,ఆలయ ఈఓ కోవూరు జనార్ధన్‌రెడ్డిలు చైర్మన్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారు, స్వామివార్లకు ప్రత్యేక పూజలు గావించి వేద ఆశీర్వచనాన్ని అందించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కమిషనర్ కోవూరు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతు కార్తీకమాసం 4వ సోమవారం ఉదయం చండీహోమం, మహాన్యాసపూర్వ ఏకాదశిరుద్రాభిషేకాలను నిర్వహించటం జరిగిందన్నారు. అలాగే వివిధ రాకాలైన పండ్లతో స్వామివారికి అభిషేకాలు జరిగిన అనంతరం అన్నప్రసాద వితరణ కావించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రదాన అర్చకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కార వేదిక వసతులలో తగ్గేదేలే అంటున్న కలెక్టర్ శుక్ల

- మహిళలకు ప్రత్యేక కౌంటర్లు
- అర్జీదారులకు భోజనం, మంచినీటి సౌకర్యాలు
- సజవుగా సాగిన పరిష్కార వేదిక
- కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మహిళలు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 17, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వసతులలో ఎక్కడ తగ్గేదే లేదంటూ కలెక్టర్ శుక్ల అధికారులకు ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే అర్జీదారులకు ఆధునిక సదుపాయాలు, కలెక్టర్ కల్పిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మహిళలకు వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి కలెక్టర్ మహిళల గుండెల్లో ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్నారు గతంలో రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద, అనేక ఇబ్బందులు పడుతున్నారని, పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో గ్రహించిన కలెక్టర్ వారి కోసం ప్రత్యేక సదుపాయాలు కనిపించారు. భోజన వసతుల్లో గాని మంచినీటి విషయాల్లో వైద్యం, హెల్ప్ డెస్క్, అర్జీ రాసే కేంద్రాలు, ఎక్కడ కూడా అర్జీదారులు ఇబ్బంది పడకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు అన్ని వసతులు కల్పించడంతో అర్జీదారులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.



## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులకు స్వాగతం పలికిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త** నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో టివి5, హిందూ ధర్మం ఛానళ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆత్మీయ స్వాగతం పలికారు. వీపీఆర్ ఆహ్వానం మేరకు నగరంలోని ఆయన ఇంటికి వచ్చిన బీఆర్ నాయుడు దంపతులకు ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు.

## హిందూపురం పార్టీ కార్యాలయంపై దాడికి

**నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన**



**నెల్లూరు రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త :** ..సత్యసాయి జిల్లా, హిందూపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ, శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి.సెంటర్ వద్ద మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించి, నిరసన తెలియజేసిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా॥ కాకాణి గోవర్ధన్ రెడ్డి

## గ్రంథాలయ పుస్తకప్రదర్శనను పరిశీలించిన గ్రంథాలయ అధికారులు

**ఆత్మకూరు, నవంబరు17ప్రభాతవార్త:** ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ.కృ ష్ణమోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.కుమా ర్రాజాలు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శను, కరెన్సీ ప్రదర్శనను సోమవారం పరిశీలి ంచారు. అనంతరం డైరెక్టర్ గ్రంథాలయ వారోతవాల కార్యక్రమాల గురించి ఇన్చార్జ్ లైబ్రేరి యన్ ఓ.శ్రీనివాసరాజును అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథా లయ శాశ్వత భవనానికి కృషి చేసిన విశ్రాంత హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.వి.శేషారెడ్డిని డైరెక్టర్ సన్మానించారు. ఏఎస్పేటకు చెందిన ఎం.డి. వాయిజ్ కరెన్సీ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈకార్య క్రమంలో తెలుగు భారతి సేవా సమితి అధ్యక్షుడు , రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎస్.సుబ్బరాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, సమితి సభ్యులు ఎస్. వి.రమ ణయ్య, కొల్లా వెంకటేశ్వర్లు, రిటైర్డ్ గ్రంథ పాలకులు ఎ.గో విందరెడ్డి, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, స్టూడెంట్స్ మోటివేటర్ వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరచడం తగదు

**కావలి, నవంబర్ 17, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్రంలోని విజయవాడలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరచటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. గ్రీవెన్స్డే సంద ర్భంగా సోమవారం ఎస్.మల్లి ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డిఓ కి వినతి అందజేసి మాట్లాడారు. వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం 500 కోట్ల రూపాయిలతో స్వరాజ్ మైధానంలో అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నిర్మించి అక్కడ సాంస్కృతిక శాఖ ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో పారిశుధ్యనికి 19 మందిని నియమిస్తే వారందరినీ తొలగించి అంబేద్కర్ విగ్రహాన్ని గాలికి వదిలివేసారని తెలిపారు. ఏ దేశనాయకుడు అయినా ఏ ప్రభుత్వమైనా దేశ స్వాతంత్ర ఉద్యమ నాయకుల విగ్రహాలను పరిరక్షించాలని తెలిపారు. జగన్మోహన్రెడ్డి నిర్మించినది కాబట్టి మేము పట్టించుకోము అనే విధానం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. అలాగైతే జగన్మోహన్రెడ్డి పథకాలను 75శాతం అమలు చేస్తున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ నుండి పాఠశాలలు3,4, 5 తరగతులు తరలించడంలాంటి పథకాలను అమలు చేయడం మంచిదేనా అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. దళిత, గిరిజన, బడుగు వర్గాలందరు అంబేద్కర్ పుణ్యాన ఉద్యోగాలు చేస్తు న్నారని తెలిపారు. కాబట్టి గతంలోని 19 మందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, ఎంఆర్పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయ రత్నం, నరసింహరావు, మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, జిల్లా బహుజన సేన నాయకులు మస్తానయ్య, జెడ్డా వాసు, విద్యార్థి సంఘ నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## పేదలకు అన్నదానం చేసిన సత్యనారాయణ

**కావలి, నవంబర్ 17, ప్రభాతవార్త:** కావలి క్రిస్టియన్ పేటలో నివాసం ఉంటున్న సత్యనారాయణ, మద్దాలి చంద్రహాస మరియు కుటుంబ సభ్యులు వారి ఇంట్లో గత 12 సంవత్సరాల నుండి ఉన్న శునకం ఉన్నట్టుండి కనిపించక పోవడంతో ఆ శునకం ఎక్కడ ఉన్నా క్షేమంగా ఉండాలని, క్షేమంగా ఇంటికి తిరిగి చేరుకోవాలని సోమవారం కావలి పట్టణం శివ రామ సుబ్బయ్య గిరిజన కాలనీ, తుఫాన్ నగర్లోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడారు పెంపుడు శునకం క్షేమంగా ఇంటికి రావడం కోసం పేదలకు అన్నదానం చేసిన దాతలు సత్యనారాయణ, మద్దాలి చంద్రహాస దంపతులకు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే వారి పెంపుడు శునకం ఎక్కడ ఉన్నా క్షేమంగా ఉండాలని, క్షేమంగా తిరిగి వారి ఇంటికి చేరుకోవారని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలి పారు. మూగ జీవాలపై వారికున్న అభిమానానికి సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత సత్య నారాయణ పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

**కావలి, నవంబర్ 17, ప్రభాతవార్త:** సమాజంలో గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా వర్ధిల్లు తున్నాయని కావలి లోక్ అదాలత్ సభ్యులు మాల కొండారెడ్డి తెలిపారు. కావలి మండలం మాతినవారిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నవరం హనుమకుమార్ అధ్యక్షతన సోమవారం 58వ జాతీయ గ్రంథాలయవారోత్స వాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రంథాలయోద్యమ పితామహులు గాడి చెర్ల హరి సర్వోత్తమరావు, ఎస్. ఆర్ రంగ నాథం తదితరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం. మాల కొండారెడ్డి మాట్లాడారు విద్యార్థులు తరచుగా గ్రంథాలయాలు సందర్శిస్తూ పుస్తకపఠనం ద్వారా జ్ఞాన సంపద ను పెంచుకోవాలి అని తెలియజేశారు. ప్రధాన ఉపాధ్యాయులు హనుమ కుమార్ మాట్లాడారు విద్యార్థులు యువత పోటీ పరీక్ష లలో విజేత లుగా నిలవాలంటే పుస్తక పఠనమే ఏకైక మార్గం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కృష్ణా రెడ్డి, రామచంద్ర, కృష్ణయ్య, సుచరిత, మల్లికార్జున రావు విద్యార్థులు, చదువరులు పాల్గొన్నారు.



## సొసైటీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో యూరియా పంపిణి

**బిట్రగుంట నవంబర్ 17 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన బోగోలు పంచాయతీ లోని బోగోలు ఒకటి, మూడవ సచివాలయాల పరిధిలో సోమవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనలతో నాగులవరం సొసైటీ అధ్యక్షులు చిలకపాటి వెంకటేశ్వర్లు రైతులకు కార్డుల ద్వారా యూరియా బస్తాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు ఎకరాకు 3 బస్తాలు చొప్పున యూరియా గుర్తింపు పొందిన కార్డుల ద్వారా పంపిణి చేస్తునట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులకు పారదర్శకంగా అందిస్తామన్నారు. యూరియా కొరత లేదని రైతులు కూడా యూరియా ను వ్యవసాయశాఖ అధికారులు సూచించన మేరాకు వాడాలన్నారు. ఈ కార్యక్రమం లో బోగోలు టీడీపీ సీనియర్ నేత గరిపినేని నాగరాజు, రైతులు పాల్గొన్నారు.



## డిజిటల్ గ్రంథాలయంపై విద్యార్థులకు అవగాహన

**మనుబోలు నవంబర్ 17 ప్రభాతవార్త :** జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా నాల్గోవరోజు మనుబోలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు డిజిటల్ గ్రంథాలయం మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు ఉపా ధ్యాయులు ఎం. వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. నిత్యం గ్రంథాలయాలకు వెళ్ళి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంధా లయాల వలన ఉపయోగాలను తెలిపారు. ఈకార్యక్రమంలో లైబ్రరియన్ అరుణ్, వాణి తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించిన ఎమ్మెల్యే

**ఉదయగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబందించి విద్యార్థుల అందరికి ఫీజులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చెల్లించారు. స్థానిక శ్రీశక్తి భవనం నందు మండల విద్యాధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు పరీక్ష ఫీజు భారం లేకుండా ఆ భారాన్ని శాసనసభ్యులు భరించి విద్యాభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన శాసనసభ్యులకు ఆయన ఈ కార్యక్రమంలో కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఫీజులు కట్టడం అభినందనీయమని కొనియాడారు. మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు విద్యార్థులు 331 మందికి 55 వేల 535 రూపాయలు నగదు ఆయా పాఠశాల హెడ్మాస్టర్లకు అందజేశారు. ఎమ్మెల్యే చేసిన సహాయానికి మంచి ఫలితాలతో ఆయన మన్ననలు కూడా అందుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతే కాకుండా పరీక్ష సామాగ్రిని కూడా పరీక్షలు ముందు ఇవ్వడానికి శాసనసభ్యులు సుముఖత తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మన్నేటి వెంకటరెడ్డి పాల్గొని శాసన సభ్యులు ఈ పని చేసినందుకు చాలా గర్వంగా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో 11 పాఠశాల హెడ్మాస్టర్లు, ఎంఈఓలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.



## అంతర్ పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి

**కలిగిరి, నవంబర్17, ప్రభాతవార్త;** పొగాకు పండించే రైతులు పైన ఉన్న వాతావరణం దృష్యా పొగాకు పంట తగ్గించి అంతర్ పంటల వైపుమొగ్గుచూపాలని ఒంగోలు పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ యస్. రమారావు తెలిపారు. సోమవారం కలిగిరి పొగాకు బోర్డులో రైతులతో సమావేశంనిర్వహించారు. డిసిపల్లి పొగాకు బోర్డు, కలిగిరి పొగాకు బోర్డు పరిదిలోని రైతులకు కలిగిరి పొగాకు బోర్డులో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ఇతర దేశాలలో పొగాకుపంట ఉత్పత్తి అధికమవ్వడంతో మనకు పొగాకు ధరలో హెచ్చుతగ్గులో నడుస్తున్నాయన్నారు. రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పొగాకు పండించినా ఆశించిన ఫలితాలు రాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనితో కంపెనీలుకూడా అధిక ధరలకు కొనుగోలు చేయడంలేదన్నారు. పైవిషయాలు తెలుసుకొని రైతులు ఇప్పటినుండే ప్రత్యామ్నయ పంటలవైపు మొగ్గుచూపాలన్నారు. కలిగిరి పొగాకుబోర్డు వేలం నిర్వాహణాధికారి రాజశేఖర్ రైతులతో మాట్లాడుతూ ఎఫ్సివి పొగాకు పంట నియంత్రణ రైతులు తప్పని సరిగా పాటించాలనిపొగాకు బోర్డు ఇచ్చిన కోటాకు అనుగుణంగా రైతులు పొగాకు పంట సాగు చేయాల్సి ఉంటుందన్నారు. బార్లీ పొగాకు సాగు చేయవద్దన్నారు. అధిక మోతాదులో పొగాకు పండించి రైతులు ఇబ్బందులుపడవద్దన్నారు. కలిగిరి మండల వ్యవసాయాధికారి జహీర్ మాట్లాడుతూ ఎఫ్సివి పొగాకు పంటకు యప్రత్యామ్నయంగా రైతులు మినుము, శనగ, పెసర, మొక్కజొన్న పంటలు వాటి వంగడాలు , విత్తన శుద్ధిప్రాముఖ్యతయాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో వింజమూరు మండల వ్యవసాయాధికారి వాసు, వింజమూరుమండల ఉద్యాన వనాదికారి సహీల్, డిసి పల్లి పొగాకు బోర్డు వేలం నిర్వాహాధికారి తదితరులు, రైతులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే కు అర్జీలు

**కొడవలూరు, నవంబర్ 17 ప్రభాతవార్త :** సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదులు పరిష్కార కార్యక్రమానికి మండల ప్రజలు వివిధ సమస్యలపై కార్యాలయముకు చేరుకుని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డికి అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన అర్జీలు భూమి సమస్యలో తప్పిదాలు, స్మశానం వాటిక, ఆధార్ కార్డులు కొరకు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత రెవిన్యూ అధికారికి తెలియపరచి పరిష్కరిస్తామని అర్జీదారులకు తెలిపారు. అదేవిధంగా వివిధ శాఖ అధికారులతో పలుఅంశాలను తెలిపి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని వసంతకుమారి, ఏపిఎం కృష్ణవేణి, రెవిన్యూ ఇన్స్పెక్టర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగభూషణమ్మ, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## కొడవలూరు గ్రంథాలయంలో కవి సమ్మేళనం

**కొడవలూరు, నవంబర్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా కవిసమ్మేళన కార్యక్రమం లైబ్రేరియన్ కె.రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కవుల, కవిత్రయం నన్నయ తిక్కన ఎర్రాప్రగడ యొక్క రచనలు మరియు జాషు వా రచనలు శ్రీ శ్రీ రచనలు మొదలగు కవుల రచనల గురించి వారు రాసిన గ్రంథాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా హై స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, హై స్కూల్ ఉపాధ్యా యులు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## అదుపుతప్పి డివైడర్ని ఢీకున్న మోటార్ బైకు ,వ్యక్తి మృతి

**మనుబోలు నవంబర్ 17 ప్రభాతవార్త :** మనుబోలులోని వీరంపల్లి క్రాస్రోడ్డు వద్ద అదుపు తప్పి మోటార్బైకు ఢీవైడర్ని ఢీకొని ఒ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు మృతుడు నెల్లూరుకి చెందిన షేక్ సుహేల్ 20 ,నెల్లూరు నుండి గూడూరుకి మోటర్ వాహనంపై వేగంగా వెళుతు అదుపు తప్పి డివైడర్ని ఢీకోనడం జరిగింది. తలకు బలమైన గాయం తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వ్యాన్ బోల్తా ఇద్దరు మృతి

**అల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని సింగపేట ప్రాంతంలో సోమవారం ఉదయం సెంట్రింగ్ పనులు చేసుకునే కూలీలు వెళు తున్న ట్రక్కు వాహనం తిరగబడి ఉప్పల సీనయ్య 54. బండ్ల ప్రసాద్ 53 ఇద్దరు మృతి చెందిన సంఘ టన చోటు చేసుకుంది. అల్లూరు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి వివరాల మేరకు కావలి రూరల్ మండలం బట్లదిన్నే గ్రామానికి చెందిన వారు సెంట్రింగ్ పనుల నిమిత్తం సెంట్రింగ్ సామాన్ వేసుకుని అల్లూరు మండలంలోని గోగులపల్లి గ్రామానికి బోలోరో ట్రక్కు వాహనంలో వెళుతుండగా సింగపేట గ్రామంలోనికి వచ్చేసరికి వాహనం యాక్సిల్ రాడ్ విరిగి రోడ్డుకు తగలడం తో వాహనం తిరగబడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందా రు. గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం నెల్లూ రుకు తరలించారు. మృతి చెందిన వారిని అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్ట్ మార్టరం నిర్వ హించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరు కొని మార్చురీలో ఉన్న మృతి చెందిన వారి మృతదేహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఇద్దరు మరణించడం దురదృష్టకరమని వారి కుటు ంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రభుత్వపరంగా ఆ కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు.





## వైసీపీ నేతల ఆరోపణలలో వాస్తవం లేదు

**బిట్రగుంట నవంబర్ 17 ప్రభాతవార్త:** రైతు సమస్యలపైన వైసీపీ నేతలు చేసిన ఆరోపణలు అవాస్తవమని టీడీపీ నేతలు ఖండించారు. మండల టీడీపీ కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం సాగునీటిని విడుదల చేయడం జరుగుతోంది అని అన్నారు. కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకట కృష్ణారెడ్డి మండలం లో సాగునీటి సమస్య లు పరిష్కరించి రైతుల మనసులు చూరగొన్నారారని తెలిపారు. విలేకరుల సమావేశం లో టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. నాగేశ్వరావు, సుదీర్ బాబు, నాగులవరం సొసైటీ అధ్యక్షులు చిలకపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ వినతి

**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 17, ప్రభాతవార్త :** ముస్లింల స్మశాన వాటికకు సంబంధించిన స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకున్నారని, సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కొత్తపల్లి కొరగుంట గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీహరి నెల్లూరు జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం స్థానిక కలెక్టర్లో కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. దగదర్తి మండలం కొత్తపల్లి కొరగుంట పంచాయతీ మజరా, సున్నపుబట్టి గ్రామంలోని సర్వే నెంబరు 351/1ఏ, ఏఎఫ్డీఎస్ నెంబరు 24/1410 పరిధిలో ఎం.0.90 సెంట్లు భూమిని ముస్లింల స్మశాన వాటికకు ప్రభుత్వం వారు ముస్లిం వ్యక్తి అయిన షేక్ మీరా సాహెబ్ తండ్రి మాబుసాహెబ్కు దగదర్తి తహసీల్దార్ 90 సెంట్లు భూమిని మంజూరు చేశారు. కాని ప్రస్తుతం ఆ స్మశాన స్థలం ఆక్రమణకు గురి అయింది. కానీ ఆ స్థలంను ఆక్రమణ చేసిన వ్యక్తి ప్రభుత్వం వారు మంజూరు చేసిన సర్వే నెంబరు 351/1 ఏ కీ బదులు 351/1 గా మార్చి అక్రమంగా అనుభవిస్తున్నాడు. దగదర్తి మండల తహసీల్దార్ వారు ముస్లింల స్మశాన వాటికకు మంజూరు చేసిన పట్టా జెరాక్స్ కాపి జతపరచడమైంది. పై తెలిపిన 90 సెంట్లు భూమిని ఆనుకొని సర్వే నెంబరు 247 లో 6.87 సెంట్లు చెరువు పోరంబోకు స్థలం ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా సాగుచేస్తున్నాడు. ఈ ఆక్రమదారుడు గతంలో రాష్ట్ర ప్రభుత్వం వారు సర్వే నెం 335/1లో 2 ఎకరాల భూమిని ఉచితంగా ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ భూమి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్టు పరిధిలోకి వచ్చినందు వలన ప్రభుత్వం వారు 2016 లో ఇతనికి 1 ఎకరంకు 13 లక్షల చొప్పున 2 ఎకరాలకు 26 లక్షలు పొందారు. ఈ ఆక్రమ ణదారుడు ఇంత పెద్ద మొత్తంలో లబ్దిపొంది మరలా ముస్లింలకు ఇచ్చిన 90 సెంట్లు స్మశాన వాటికను, 6.81 సెంట్లు చెరువు పోరంబోకు స్థలం ఆక్రమించుకుని అనుభవిస్తున్నాడు. కావున ఆక్రమణకు పాల్పడ్డ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బెల్లంకొండ శ్రీహరి తెలియజేశారు.



## చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 17, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 130 మంది బాధితుల నుండి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల వినతులు స్వీకరించారు. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫిర్యాదుదారులను మాట్లాడించి, వారికి తక్ష ణమే ఉపశమనం కలిగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్పి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 130 ఫిర్యాదులు అందాయి. టీపీ గూడూరు పరిధికి చెందిన వృద్ధుని, తనకి హక్కుగా ఉన్న ఇంటిని పెద్ద అల్లుడు శ్రీనివాసులు రెడ్డి ఇంటికి తాళం వేసి, ఇంటి నుండి తరిమేసి, చంపుతానని బెదిరిస్తున్నాడని, తనకు మగ పిల్లలు లేరని, ఇద్దరు ఆడపిల్లలని, భార్య చనిపోయినట్లు, విచారించి న్యాయం చేయాలని, అదే విధంగా కలిగిరికి చెందిన వృద్ధురాలని, తన చిన్న కొడుకు శ్రీనివాసులు, కోడలు విజయలక్ష్మి తన జీవనోపాధి కోసం ఇచ్చిన పొలాన్ని సాగుచేసుకోనికుండా ఇబ్బంది పెడుతున్నారని, వేధిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ఇందు కూరుపేటకి చెందిన మహిళకుమారుడు లావోస్లో ఉండగా వేరే కేసులో జైలుకు వెళ్లినట్లు, లావోస్లో ఉన్నటువంటి షాజహాన్, సల్మాన్లు తన కుమారుడికి సహాయం చేస్తానని నమ్మించి రూ.10 లక్షల నగదు తీసుకొని ఎటువంటి సహాయం చేయలేదని, మోసం చేశారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళ తన భర్త గాజు సీసాల వ్యాపారం చేస్తున్నట్లు, సెప్టెంబర్ 13వ తేదీన షాప్కు వెళ్తున్నానని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని, సదరు విషయమై బాలాజీ నగర్ పోలీస్ స్టేష న్లో కేసు నమోదు అయినట్లు, త్వరితగతిన తన భర్త ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పిగిరిధర్, ఎస్బి డిఎస్పి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పిసీఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, ఎస్బి సీఐలు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్లీన్ అండ్గ్రీన్ విలేజ్(థీమ్;5)పై శిక్షణాతరగతులు

**కలిగిరి, నవంబర్17, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని సర్పంచిలు, ఉపసర్పంచిలకు ఒకరోజు శిక్షణా తరగతులు ఈనెల 18నుండి 26వరకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి ప్రత్యూష ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు, జిల్లా అధికారుల ఆదేశా నుసారం ,క్లీన్ అండ్ గ్రీన్ (థీమ్;5)అనే అంశంపైఒకరోజు శిక్షణా కార్యక్రమం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి కలిగిరి మండలంలోని సర్పంచిలు, ఉపసర్పం చిలు, పంచాయితీ కార్యదర్శి లు, మండల పరి దిలో ఉన్న యంఆర్సిలు, గ్రీన్అంబాసిడర్లు, మరియు గ్రీన్ గార్డులు, ప్రతి గ్రామ పంచాయితీనుండి విఓలుకు సంభంది ంచిన ప్రసిడెంట్లు, వైస్ ప్రసిడెంట్లు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఇందులో 18;11;25 ఉదయం 10 గంటలకు కలిగిరి యంపిడిఓ కార్యాలయంలో జరిగేసమావేశానికి అందరూసర్పంచిలు, ఉపసర్పంచిలు, పంచాయితీ కార్యదర్శి లు హాజరుకావాలన్నారు. అదేవిదంగా21;11;25 ఉదయం 10గంటలకు యస్ డబ్ల్యు పిసిసెంటర్ నాగసముద్రములో అందరూ యంఆర్సిలు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు హాజ రుకా వాలన్నారు. 26;11;25న ఉదయం 10గంటలకు కలిగిరి యండిఓ కార్యాలయంలో జరుగు సమావేశానికి విఓలకు సంభందించిన ప్రసిడెంట్లు, వైస్ ప్రసిడెంట్లు హాజరుకావాలని యంపిడిఓ తెలిపారు.

## అభయ ఆంజనేయస్వామి వారి సన్నిధిలో కార్తీక వనబోజనాలు

**కలువాయి నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని కుల్లూరులో ఆరామ మారుతి నిలయం శ్రీ అభయ ఆంజనేయస్వామి సన్నిధి నందు మాజీ శాసన మండలి సభ్యులు మాదాసులు గంగాదరం ,నళినమ్మ దంపతుల ఆధ్వర్యంలో పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం వన మహోత్సవ బోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు ,ఉసిరికి చెట్టు పూజ, శివపూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా గ్రామంలో కొలువైవున్న శ్రీ గంగేశ్వరస్వామి ఆలయం నందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం పురస్క రించుకొని ప్రతి ఏడాది స్వామి వారి సన్నిధిలో వనబోజన మహోత్స వాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహి ంచడం జరుగుతుందని ప్రత్యేకించి ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని పరమేశ్వరునికి పూజలు నిర్వహించడం జరిగిందని మాదాసు దంపతులు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలతోపాటు కార్తీక మాసంలో దీక్షలు చేపట్టిన భక్తులు, పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించారు.



## నూకన్న పల్లిలో పరిసరాల పరిశుభ్రత అవగాహన

**కలువాయి నవంబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని నూకన పల్లి గ్రామ పరిసర ప్రాంతాలతోపాటు పాఠశాల నందు శ్రీ శివసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విక్రమ సింహపురి యూని వర్సిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో శ్రీ శివసాయి డిగ్రీకళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే విధంగా గ్రామంలోని పిచ్చి మొక్కలను చెత్తా చెదారలు తొలగించడం రోడ్లపైన ఉన్న గుంటలను పూడ్చడంతోపాటు పాఠశాల, పంచాయితీ నీళ్ళ ట్యాంకులు శుభ్ర పరచి బ్లీచింగ్ చల్లే కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ సుంకు మౌనిక, కార్యదర్శి జనార్దన్, పాంశాల ఉపాధ్యాయులు, వెంకట కృష్ణారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ జి.నరేంద్ర కుమార్, ఎన్ఎస్ ఎస్ పిఓ డి.జనార్దన్, అద్యాపకులు గ్రామస్తులు పాల్గొన్నారు




## ఘనంగా వి.ఎస్.యు అంతర్ కళాశాలల క్రీడా పోటీలు

**కావలి, నవంబర్ 17, ప్రభాతవార్త:** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలోని డాక్టర్ డి.ఆర్. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు సోమవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పురుషుల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బాస్కెట్, ఫుట్ బాల్, వాలీబాల్, బ్యాట్మెంటన్ మరియు టెన్నిస్ క్రీడలను నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస రావు, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీతలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుదాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి అల్లం శ్రీనివాసరావు మాట్లాడారు క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొంటూ వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. క్రీడాల్లో స్థాయి ప్రతిభ చూపించిన విద్యార్థులకు ఎన్నో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఇటువంటి అవకాశాలు ప్రతి విద్యార్థి పొందాలని తెలియజేశారు. అదేవిధంగా యూనివర్సిటీ నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. రిజిస్ట్రార్ కె.సునీత మాట్లాడారు యూనివర్సిటీ క్రీడాకారులు మంచి ప్రతిభ కనపరుస్తున్నారని ప్రతి సంవత్సరం యూనివర్సిటీ లో క్రీడాకారుల సంఖ్య పెరగాలని కోరారు. కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి మాట్లాడారు క్రీడాకారులు ఆటలతో పాటు చదువులో కూడా శ్రద్ధ చూపించి మంచి భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని కోరారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఛైర్మన్ వెంకట్రాయులు మాట్లాడారు యూనివర్సిటీ లో జరిగే అన్ని కార్యక్రమాలకు కళాశాలలు ఎంతో సహకరిస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు, అబ్జర్వర్ రవీంద్రబాబు, టోర్నమెంట్ ఆర్గనైజర్ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి అన్ని కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్, క్రీడాకారులు అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## టి.పి.గూడూరులో నవంబర్ 17 నుంచి 26 వరకు ఆధార్ స్పెషల్ క్యాంపులు

**తోటపల్లి గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:** మండలంలోని పాఠశాలల్లో చదువుతున్న 5-15 ఏళ్ల విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ కోసం నవంబర్ 17 నుంచి 26 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారులు తెలిపారు. 16 గ్రామ సచివాలయ పరిధిలోని విద్యార్థులకు క్రింది పాఠశాలల్లోఆధార్ క్యాంపులు ఏర్పాటు చేశారు: జడ్.పి.హై స్కూల్, వరిగొండ 17.11. 2025, యం.పి.యు.పి.స్కూల్, నరుకూరు18.11.2025నుండి22.11.2025, యం.పి.పి. స్కూల్, పేడూరు24.11.2025 నుండి 26.11.2025, జడ్.పి.హై స్కూల్, టి.పి.గూడూరు 17.11.2025 నుండి 19.11.2025 జడ్.పి.హై స్కూల్, ఈదురు20.11.2025నుండి24.11.2025, జడ్.పి.హైస్కూల్, వరకవిపూడి 25.11.2025 నుండి 26.11.2025, జడ్.పి.హై స్కూల్, చెనపల్లి పాలెం 17.11.2025 నుండి 22.11. 2025, యం.పి.పి.స్కూల్, పొట్లపూడి24.11.2025నుండి26.11.2025. హెడ్మాస్టర్లు విద్యార్థులను షెడ్యూల్ ప్రకారం సమీప క్యాంపులకు పంపించాలని, పాఠశాలలు ఆధార్ కిట్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసు సిబ్బంది ఈశిబిరాల్లో విధులు నిర్వర్తించనున్నారు. శిబిరాలకాలంలో ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని అధికారులు స్పష్టం చేశారు.

## మెప్మా ద్వారా సఖి సురక్ష మెడికల్ క్యాంప్‌లు నిర్వహణ

**నెల్లూరు సిటీ, నవంబర్ 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెప్మా వారు ఈ వైద్య ప్రైవేట్ లిమిటెడ్ వారితో ఒప్పందం చేసుకొని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ కింద ఉన్న నెల్లూరు కార్పొరేషన్, కావలి కందుకూరు మున్సిపాలిటీ లలో 35 సంవత్సరాల పై బడిన మహిళా పొదుపు సభ్యులకు వివిధ అనారోగ్య సమస్యలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా హైపర్ టెన్షన్, డయాబెటిస్ మెల్లిటస్, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె సంబంధ పరీక్షలు, అనీమియా, విటమిన్ లోపం. ప్రోటీన్ మాల్ న్యూట్రిషన్ బిఎంఐ, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, డిప్రెషన్, అంజ్జైటీ, మానసిక ఒత్తిడి, మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్ వంటి అనారోగ్య సమస్యల కొరకు నిర్ధారణ పరీక్షలు చేయబడును అంతే గాకుండా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ ఇవ్వండును ఆధార్‌కి లింక్ అయిన ఫోన్ క్యాంప్‌కు వచ్చే పేషెంట్ లు తెచ్చుకోవలెను అంతే గాకుండా సంఘం ఐడి నెంబర్ కూడా పేపర్‌లో రాసుకొని హాజరు కావలెను నెల్లూరు కార్పొరేషన్ డిసెంబర్ 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు క్యాంప్‌లు జరుగును కావలి మున్సిపాలిటీ డిసెంబర్ 6వ తేదీన రెండు క్యాంప్‌లు జరుగును కందుకూరు మున్సిపాలిటీ నందు డిసెంబర్ 10వ తేదిన క్యాంప్ జరుగును ఇంత మంచి అవకాశం మెప్మా మహిళ సంఘ సభ్యులకు కలిగింది. అందువల్ల అందరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఒక ప్రకటనలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా బి.లీలా రాణి కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లలో మెరుగైన వసతులు కల్పించాలి



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 17, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుకి జిల్లాలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లలో మెరుగైన వసతులు కల్పించాలని న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బీసీ హాస్టల్స్ మరియు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలోని విద్యార్థులకు సౌకర్యాలు కరువయ్యాయని తెలుపుతూ పరిశుభ్రత లోపాలు ఉన్నాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు అందుబాటులో మెడికల్ సిబ్బందిని ఉంచాలని జాయింట్ కలెక్టర్‌ని కోరుతూ పలు పత్రికల్లో వచ్చిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే చర్యలు తీసుకుంటానని జెసి తెలియజేశారు.

## ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన వార్డు కౌన్సిలర్ 'సూరా'



**ఆత్మకూరు, నవంబరు17ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని 20వ వార్డులో ఉన్న సోషల్ వెల్ఫేర్ ఎస్సీ హాస్టల్‌ను సోమవారం స్థానిక వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఇక్కడ విద్యార్థులకు అందుతున్న భోజనం, ఇతర వసతుల గురించి విద్యార్థులనడిగి తెలుసు కున్నారు. వారికి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో, హాస్టల్లో ఉండే విద్యార్థులకు సరైన వసతులు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆశించిన విధంగా తమ నేత రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో తన పరిధిలో ఉండే వివిధ హాస్టల్స్‌ను , పాఠశాలలనఉ పరిశీలించి ఇక్కడ విద్యార్థులకు ఉండే సమస్యలను తెలుసుకొని తమ మంత్రి దృష్టికి తీసుకెళ్ళేందుకు ఇక్కడ పరిశీలించానన్నారు. ఈ హాస్టల్లో వసతులన్నీ బాగున్నాయని, భోజనం కూడా రుచికరంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులతో విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును పొందాలన్నారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ స్పందన, టిడిపి 20వ వార్డు అధ్యక్షుడు గురునాధం శీనయ్య, నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లపాల్యెంలో శ్రీ మాతమ్మ ఆలయం అద్భుతం



**పొదలకూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :** పొదలకూరు మండలం తాటిపర్తి పంచాయతీ నల్లపాళెంలో శ్రీ మాతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం మహోత్సవంలో సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సోమిరెడ్డికి అర్చకులు ఆశీర్వచనం పలికారు. శ్రీ మాతమ్మ తల్లి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఏ గ్రామంలో దేవాలయం నిర్మించుకోవాలని స్థానికులు కమిటీగా ఏర్పడినా టీటీడీ ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయిస్తున్నామన్నారు. ఏ గ్రామస్తులైనా కొంత మొత్తం డిపాజిట్ చేస్తే కామన్ గుడ్ ఫండ్ కింద అంతకు రెండింతల నిధులు మంజూరు అవుతున్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని ఆలయాల మరమ్మతులకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఆయా గ్రామాల నాయకులు నిధులు అవసరమైన దేవాలయాల వివరాలను మా దృష్టికి తేవాలని సూచిస్తున్నామన్నారు. కసుమూరు దర్గాలోనూ అన్నదాన కార్యక్రమం చేపట్టేందుకు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ కృషి చేస్తున్నారని అన్నారు. చర్చిల విషయంలోనూ అవసరమైన సాయం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## సింగపేట(అల్లూరు మండలం) దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ బీద

**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం :** బొలెరో వాహనం బోల్తా పడి బట్ల దిన్నె గ్రామానికి(కావలి రూరల్‌మండలం) చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉప్పాల శీనయ్య, బండ్ల ప్రసాద్‌లు ప్రాణాలు కోల్పోవడం బాధించింది. ఉప్పాల శీనయ్య, బండ్ల ప్రసాద్‌ల మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది. ఉపాధి పనుల నిమిత్తం బయలుదేరిన ఉప్పాల శీనయ్య, బండ్ల ప్రసాద్‌లు మరణించగా, మరో 5 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరికి మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అడగా ఉంటుంది. ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలను, జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలి. సింగపేట దుర్ఘటనలో గాయపడిన క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని కోరుకుంటూ, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను అని బీద రవిచంద్ర అన్నారు.

## ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిని గుర్తించండి



**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త -వైద్యం :** కుష్టు వ్యాధి నివారణకు జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది కలిసికట్టుగా పని చేసి ఆశించిన లక్ష్యా లు సాధించాలని డీఎం అండ్‌హెచ్‌ఓ వి. సుజాత పిలుపు నిచ్చారు. నెల్లూరులోని ఎన్టిటీ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమ వారం ఆమె లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ముందస్తుగా గుర్తింపే లక్ష్యంగా ఈ క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఆశా, ఆరోగ్య కార్యకర్తలు కుష్టు వ్యాధి నిర్మూలనకు కట్టుబడి వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. సోమవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు ఈ క్యాంపెయిన్ కొనసాగుతుందని వివరించారు. అనంతరం లెప్రసీ ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్‌కే ఖాదర్ వలి మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 30వ తేదీ వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ జరుగుతుందని, ప్రతి ఆశ, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే చేపట్టి లెప్రసీ బాధితులను గుర్తించాలన్నారు. వైద్యులు నిర్ధారించిన ప్రొఫార్మాలో కేసు వివరాలు నింపి లెప్రసీ సెల్‌కి రిపోర్ట్స్‌ను సకాలంలో అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎన్‌ఎంఓ డాక్టర్ సీహెచ్ సురేంద్ర, డీఎఫ్‌ఐటీ కోఆర్డినేటర్ సతీష్, డాక్టర్ కే.షాలిని, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శేషమ్మ, పీఎంఓ మల్లమ్మ, డీపీఎంఓ డాక్టర్ సునీల్, డాక్టర్ బీవీ సుబ్బయ్య, వై.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలబాలికలకు వ్యాసరచన పోటీలు



**జలదంకి, నవంబర్17, ప్రభాతవార్త:** 58వ జాతీయ గ్రందాలయ వారోత్స వాలలో భాగంగ మండల పరిదిలోని బ్రాహ్మణక్రాక శాఖ గ్రందాలయంలో సోమవారం బాలబాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ ఎం విజయలక్ష్మి ఆద్వ ర్యంలో ఈపోటీలు చేపట్టారు. స్థానిక ప్రాదమిక పాఠశాల విద్యార్ధి నీ, విద్యార్తులు ఎంతో ఉత్సాహంగ ఇందులో పాల్గొని తమ ప్రతిభను చాటారు. అంతేకాకుండ పలు రకాల ఆటలపోటీలను నిర్వహించి పిల్లలను ఎంతో ఉత్సాహపరచారు .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రదానో పాద్యాయుడు శ్రీ రావ్ ప్రసాద్ తదితరులు ఎంతో సహకారమందించారు.

## సీబీజీ ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వొద్దని గిరిజనులు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 17, ప్రభాతవార్త :** తమ గ్రామంలో ఉన్న మేత పోరంబోకు భూమిని రిలయన్స్ సంస్థకు చెందిన సీబీజీ (బయోగ్యాస్) ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వొద్దని నల్లబొట్లపల్లి గ్రామానికి చెందిన గిరిజనులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ నల్లబొట్లపల్లి గ్రామ రెవెన్యూకి సంబందించిన సర్వే నెంబరు 13లో సుమారు 107 ఎకరాలు మేరపోరంబోకు భూమి ఉందని తెలిపారు. ఈ భూములకు సంబంధించి 67ఎకరాలు డీకే పట్టాలను స్థానికులకు అధికారులు ఇవ్వడం జరిగిందని, మిగతా భూమిని కొంత మంది ఆక్రమించారని తెలిపారు. ఆక్రమణ భూమి పోగా 35 ఎకరాలు ప్రభుత్వ మేత పోరంబోకు భూమి ఉందని అయితే ఈ భూమిని అధికారులు రిలయన్స్ సంస్థకు చెందిన సీబీజీ(బయోగ్యాస్) ప్లాంట్ కొరకు కేటాయించి ఉన్నతాదికారులకు నివేదిక పంపడం జరిగిందని తెలిపారు. ఈ 35 ఎకరాల్లో మేము మూగజీవులు అయిన మేకలు, బర్రెలు, గొర్రెలు, తదితరవి మేపుకుంటూ గిరిజనులమైన మేము జీవనం సాగిస్తున్నామని, ఈభూమిలో కూడా బయోగ్యాస్‌కు అనుమతులు ఇస్తే మాకు జీవనాధారం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వకుండా తమకు న్యాయం చేయాలని వారు కోరారు. టీడీపీ సీనియర్ నాయకులు కేపీ రాజు, గ్రామస్తులు చంద్రశేఖర్, బండి గోపి, అశోక్, ముత్యాలయ్య, చెంచయ్య, ధర్మయ్య, జయరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కవి సమ్మేళనాలతో మానసిక ఆలోచన పెరుగుతుంది



**వింజమూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :** కవి సమ్మేళనాలను తరచూ పరిశీలిస్తుంటే మానసికమైన ఆలోచనలు కలుగుతాయని గంధ్ర మనోజ్ కుమార్ తెలిపారు. గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంధాలయాధికారి జే.కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ విద్యార్థులు ఇప్పటి నుండే రచనల పట్ల ఆసక్తి చూపాలన్నారు. కవితలు, కథలు చిన్న చిన్న నాటిక సంభాషణలు తదితరలు రాయటం అలవాటు చేసుకున్నట్లయితే భవిష్యత్తులో మంచి రచనలు చేయడం అభ్యాసం అవుతుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ఈ కవి సమ్మేళనాలు కూడా ఉపయోగపడతాయన్నారు. కవులు ఏ విధంగా తన రచనను ప్రారంభిస్తున్నారో ఆ రచనలు ఎలాంటి అంశాన్ని సూచిస్తున్నాయో అవి ఇచ్చే సందేశం ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. గ్రంధాలయాలను సక్రమంగా ఉపయోగించుకుని తద్వారా పొంది ప్రయోజనాన్ని భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు వీరరాఘవులు, విద్యార్థులు ఉన్నారు.

## గ్రామీణ రోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలి



**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త :** కోవూరు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో కోవూరులోని ధ్వంసమైన గ్రామీణ రోడ్ల దుస్థితిపై ఎంపీడీవో శ్రీహరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ గత కొంత కాలంగా కోవూరు మండలంలోని గ్రామీణ రోడ్లు నిర్మాణాలకు నోచుకోలేక ప్రయాణికులు, ద్విచక్ర వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ దుస్థితి కారణంగా అనేక ప్రమా దాలు కూడా చోటు చేసుకుంటున్నాయన్నారు. గతంలో ఈ రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు అవి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్‌కే బాబు, జి. బుజ్జయ్య, అఫ్రోజ్, హరి , సురేష్, యస్థాని, చాన్‌బాషా, శ్రీనివాసులు, మస్తానయ్యలు ఉన్నారు.

## పాఠశాలలో ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,నవంబం17 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆధార్‌లో తప్పుఒప్పులు ఉన్నా బయోమెట్రిక్ అప్‌డేషన్ కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 17,18,19 తేదీల్లో పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రం ఉంటుందన్నారు. అదేవిధంగా 20వ తేది నుంచి 22వ తేది వరకు గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాలలోనూ.. 24 నుంచి 26 వరకు ఇనమడుగు జడ్పీ పాఠశాలలోనూ.. ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని 5 నుంచి 15 సంవత్సరాల పైబడిన విద్యార్థులు ఆధార్ బయోమెట్రిక్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండిఖికి స్పందన



**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం :** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఎపిఎస్పిడిసిఎల్ నిర్వహిస్తున్న ఖిడయల్ యువర్ సిఎండిఖి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం జరిగింది. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా నెల్లూరు జిల్లా నుండి 8 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ లైన్ మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ఫార్మర్ల మార్పు, లోఓల్టేజ్ సమస్య. ట్రాన్స్ ఫార్మర్ల సామర్థం పెంపు, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ అంశాలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని వివరించారు. గతంలో ఖిడయల్ యువర్ సిఎండిఖి ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలలో అధిక శాతం సమస్యల్ని ఇప్పటికే పరిష్కరించామన్నారు. సాంకేతికపరమైన అడ్డంకులున్నవి మాత్రమే పెండింగులో వున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 9133331912 కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ !! ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ !! హెచ్ఆర్డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకి రామ్, జె. రమణా దేవి, ఎన్. శోభావాలెంటీనా, కె. ఆదిశేషయ్య, యం. మురళీకుమార్, పి. సురేంద్ర నాయుడు, జనరల్ మేనేజర్లు చక్రపాణి, రాజశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, బాస్కర్ రెడ్డి, ప్రసాద్, వెంకట రాజు, విజయన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిదీ రాజకీయం చేయడం సిగ్గుచేటు



**నెల్లూరు, నవంబర్ 17, ప్రభాత వార్త-వైద్యం :** ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం సబబు కాదంటూ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హితవు పలికారు. నెల్లూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నమంత్రి విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమా ధానం ఇస్తూ మాటా ్లడారు. నెల్లూరు చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయన్నారు. అయితే దాన్ని రాజకీయం చేయటం సిగ్గుచేటని తెలిపారు. చింతా రెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మూడు నెలల్లో టెండర్లు పిలుస్తామని స్పష్టం చేశారు. పనులు ప్రారంభించిన తర్వాత ఏడాదిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. కొందరు ఈ విషయమై రాద్ధాంతం చేసేందుకు ధర్నాలు చేస్తున్నారని, ఇది నిజంగా సిగ్గుపడాల్సిన విషయం అని ఎద్దేవ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా ఆరోపణలు అవాకులు చవాకులు పేలడం మంచి పద్ధతి కాదంటూ మంత్రి నారాయణ తనదైన శైలిలో హితవు పలికారు.

## నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త :** కోవూరు లోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో నిర్మి స్తున్న సచివాలయ నిర్మాణ పనులను సోమ వారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ఆకస్మికంగా పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేకుండా పనులు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సచి వాలయ ఉద్యోగులు ఉన్నారు.

**దస్తావేజులు పోయినవి**

నా క్లయింట్ అయిన షేక్ అయేష భర్త నాయబ్ బాషా గారు బుచ్చిరెడ్డిపాలెంలోని కుమ్మరివీధి ఏరియలోని ఇంటికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ 1069/1999, మరియు 532/1998 తేది 11.11.2025న బుచ్చిరెడ్డి పాళెంలోని బస్టాండ్ సెంటర్‌లో జెరాక్స్ తీయుటకు పోగా అక్కడ పోయినది. ఈ ఇంటికి సంబంధించి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ ఎవ్వరికైనను దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించగలరు.

**షేక్ అయేష, సెల్: 9989847615**

## 108 కిలో చక్కెరతో శివుని అభిషేకం



**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో కార్తీక మాస ఆఖరు సోమవారం పర్వదినం సందర్భంగా ప్రాతఃకాలమునే స్వామివారికి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో మహన్యాస పూరక రుద్రాభిషేక పూజలను సాంప్ర దాయ బద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 కిలోల పంచధారతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలి





**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రంథాలయంలో పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ సంచాలకులు ఏ. కృష్ణమోహన్ తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో మేధావులు, చరిత్రకారులు, స్వాతంత్ర్య సమరయోధులు యొక్క పుస్తకాలు ఉన్నాయని, వాటి పట్ల విద్యార్థులు దృష్టి సారిస్తే వారి మేదస్సు మరింత పదును పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన పరిశీలించి శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి వచ్చే సీనియర్ పాఠకుడైన ఆర్. సత్యనారాయణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. భారతి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పి. శ్రీనివాసులు, విద్యార్థులు ఉన్నారు.

## భారీస్థాయిలో అన్నదానం



**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాస చివరి సోమవారం పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దాత సహకారంతో భారీస్థాయిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా బస్మాభిషేకం



**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త :** స్థానిక శ్రీ కామా క్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాస చివరి సోమవారం పర్వదినం సందర్భంగా సా యంత్రం మహదేవునికి 108 కిలోల బస్మంతో ప్రత్యేక అభిషేక పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘ నంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరా మయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులతో పాటు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని ఈ కార్యక్ర మాన్ని అత్యంతవైభవంగా నిర్వహించారు. అనం తరం స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్ను లపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక సోమవారం పూజలు



**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీ కచివరి సోమవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ప్రాతఃకాలమునే స్వామివారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలం కరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు పాల్గొని కార్తీక దీపాలు వెలగించి ప్రత్యేక పూజలు చేపట్టారు.

## కావలిలో ప్రభుత్వ కళాశాలలు మంజూరు చేయాలి



**కావలి, నవంబర్ 17, ప్రభాతవార్త:** కావలి పట్టణంలో ప్రభుత్వ కళాశాలలను మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయం నందు ఏవో కి కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ ,ఐటిఐ కళాశాలలు మంజూరు చేయాలని మరియు పలు సమస్యలపై సోమవారం వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు కావలి పట్టణంలో ప్రభుత్వ కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. పేద ,మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టలేక చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని, పట్టణంలో వెంటనే ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, ఐటిఐ కళాశాలలు మంజూరు చేయాలని కోరారు.కావలి పాపిరెడ్డి చెరువు వద్ద సుమారు 29 కోట్లతో కేంద్ర ప్రభుత్వం అమృత నిధులతో నిర్మిస్తున్న సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్, కార్యదర్శి మట్టా మల్లికార్జున, శ్రీనిక్ కుమార్ జైన్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు మంగమూరు వెంకటరెడ్డి, వల్లపు తిరుపతయ్య, దేవాండ్ల రాకేష్,అన్నంగి రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 17, ప్రభాతవార్త :** ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల సమాచారం మేరకు సంగంకు చెందిన నారాయణ(35) కొంత కాలంగా సుందరయ్యకాలనీలో నివాసం ఉంటున్నాడు. కుటుంబ కలహాలో? ఆర్థిక ఇబ్బందులో? మరేదైనా ఇతర కారణాలేమో తెలియదుకాని ఆదివారం ఆయన సుందరయ్యకాలనీ సమీపంలోని దుకాణాల వద్ద పురుగుల మందుతాగి నారాయణ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం నారాయణ మృతిచెందాడు. వేదాయపాలెం పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించి మృతుని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో మహారుద్రహోమం

**బుచ్చి నవంబర్ 17 ప్రభాతవార్త** కార్తీక మాసం నాల్గవ సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు,వేది పండితుల మంత్రోచ్చరణలతో ఉదయంమహా రుద్ర హోమం, సాయింత్రం అధికార హారతి రాతి నందిశ్వరునికి ప్రదోష కాల అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. రుద్రహోమానికి నెల్లూరుకిచెందిన తుమ్మగుంట రమణ య్యనాయుడు, విమలమ్మ దంపతులు వారి కుటుంబసభ్యులు ఉభయకర్తలుగా వ్యవహారించారు. ఉదయం ప్రధాన ఆలయంలో గణపతి పూజ, స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన పూజలునిర్వహించారు. మంగళవాయిద్యాల నడుమపూజా ద్రవ్యాము లతో ఆలయ ప్రదక్షణ చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ గుండం వద్ద గణపతి పూజ,పుణ్యా హావచనం,కార్యక్రమాలతో హోమం ప్రారంభించడం జరిగింది. అనంతరం అగ్ని ప్రతిష్ఠ,అగ్ని సంస్కారం, లక్ష్మీగణపతి హోమం,నక్షత్ర సహిత నవగ్రహ హోమం, 11 మంది రుత్వికులు చే మహారుద్ర హోమం, శ్రీసూక్త దుర్గా సూక్త, సహిత ఖడ్గమాల హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు వేద మంత్రోచ్చరణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. త్రయోదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొలువైవున్న అధికార రాతి నందీశ్వరునికి ఏకాదశ ద్రవ్యాలు ప్రత్యేక పుష్పాలంకరణతో అభిషేక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, కార్యనిర్వా హణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు నక్కల శివకృష్ణ, తిరువాయిపాటి నందకుమార్, జొన్నలగడ్డ వరలక్ష్మీ, కీలుకుప్ప శ్రీనివాసులు, సూరాయపాళెం ప్రత్యూషా, ముంగర సుధాకర్,ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.





## 25 లోపల స్మార్ట్ రైస్ కార్డులు తప్పక తీసుకోవాలి

**- ఇంచార్జి పౌరసరఫరాల శాఖ అధికారి లీలారాణి**

**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 17, ప్రభా తవార్త** నెల్లూరు జిల్లాకు సంబంధించి స్మార్ట్ రైస్ కార్డులు మొత్తం 7,10,998 మంజూరై ఉన్నాయని, ఇప్పటి వరకు 6,35,716 కార్డులు (89) మాత్రమే స్మార్ట్ రైస్ కార్డులు తీసుకుని ఉన్నారని ఇంకనూ 75,282 కార్డులు తీసుకోవలసి యున్నదని, స్మార్ట్ రైస్ కార్డులు తీసుకోవలసిన కార్డు దారులందరూ ఈ నెల. 25 లోపల మీ చౌకదుకాణ డీలరు వద్ద/ సచివాలయం వద్ద కానీ సంప్రదించి సదరు స్మార్ట్ రైస్ కార్డులు తీసుకొనవలసినదిగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి లీలారాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు సంబంధించి 20,17,681 యూనిట్లు ఈకేవైసి చేయవల్సిందిగా, 19,41,252 యూనిట్లకు మాతమే ఈ కెవైసి చేసియున్నారని, ఇంకనూ 76,429 యూనిట్లకు ఈకేవైసి చేయవసియున్నదని. అందువల్ల రైస్ కార్డులలోని సభ్యులందరూ కూడా తప్పకుండా తేది 25.11.2025 లోపల మీకు దగ్గరలో వున్న చౌక దుకాణ డీలరును సంప్రదించి ఈకేవైసి చేయించుకోవాల్సిందిగా ఆమె తెలిపారు.

## చీమకు కూడా హానీ చేయబోము

**- సరేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి - రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోగ పనులు**

**పొదలకూరు, నవంబర్ 17, ప్రభాతవార్త** వైసిపి హయాంలో మాదిరిగా వేధింపులు ఉండవని, కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చీమకు సైతం హానీ తలపెట్టబోమని, అవసరమైతే ఎవ్వరికైనా సహాయం చేసేందుకు సిద్ధమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించారు. పొదలకూరు మండలం నల్ల పాల్యెంలో విలేకరులతో మాట్లాడుతూ పని పాట లేని కాకాణి యూరియా కోసం మళ్లీ జైలుకెళ్తానని అంటున్నాడని చేసిన పాపాలు చాలా ఉన్నాయని వాటి కోసం జైలుకు వెళ్లాల్సిందే అని ఇప్పటికే ఒక మారు జైలు జీవితం అనుభవించాడని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శించారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని ఇప్పటికీ అన్నీ కాల్వాలకు నీరు విడుదల చేసామన్నారు. ఒక టిఎంసికి కచ్చితంగా పది వేల ఎకరాలకు తగ్గకుండా పంట పండించే బాధ్యత రైతులతో పాటు అధికారులకు ఉందని చెప్పారు. సేద్యం చేసే ప్రతి రైతుకు యూరియా అందేలా ముందొస్తుగానే కార్డులు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన మేరకు ఎకరాకు మూడు యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఎరువుల కొరత జాతీయ స్థాయి సమస్య. అది ఒక సర్వేపల్లికే, నెల్లూరుకే పరిమితం కాలేదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో టిడిపి నాయకులు, కార్యకర్తలకు, యూరియా అందకుండా వేధించారని చెప్పారు. టిడిపి సానుభూతిపరుల భూముల రికార్డులను ఇష్టారాజ్యంగా మార్చేసారన్నారు. ఇప్పుడేమో నిద్ర లేచిన మొదలు తనను, చంద్రబాబును ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా కాకాణి పెట్టుకున్నాడని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న మంచి ఆయనతో పాటు వాళ్ళ పార్టీకి కనిపించడం లేదని అన్నారు. యూరియా విషయంలో మేము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎక్కడా రైతుకు ఇబ్బంది లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నామన్నారు. రైతులకు ఉపయోగ పడే దొంకా, లింకు రోడ్ల విషయంలో ఇప్పటికే నిధులు మంజూరు చేసామని గుర్తు చేసారు. ప్రజా ప్రయోగ పనుల విషయంలో రాజకీయాలకు తావే లేదని చీమకు కూడా హామీ తలపెట్టే మనస్థత్వం మాది కాదని స్పష్టం చేసారు. కాకాణి మాదిరిగా అమాయకులను జైలుకు పంపలేదని, ఆర్య వైశ్యులను జైలుకు పంపలేదని, పంట పొలాలు సాగు చేసుకునే టిడిపి సానుభూతి రైతులను కక్షకట్టి వాళ్ల నష్టపోయేలా వారి పొలాలకు ఉన్న తూములను ధ్వంసం చేసి, రొయ్య సాగుచేసుకునే రైతులను రొయ్యలు కాలువాల్లో కలిసిపోయే విధంగా అక్రమంగా పొలాలకు చిల్లులు పెట్టారన్నారు. చేతనైతే పేదలకు సాయం చేస్తామే కానీ కాకాణి మాదిరిగా వేధించబోమని మరోమారు సోమిరెడ్డి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన ట్రాన్స్‌కో ఏఈ



**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తున్న రమేష్‌బాబుకు పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయనను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదోన్నతి కల్పిస్తూ పుట్టపర్తి ట్రాన్స్‌కో డివిజన్‌కు బదిలీ చేశారు.

## నీటి సంఘం అధ్యక్షుడి చొరవ.. శుభ్రమైన క్రీడా మైదానం

**కోవూరు, నవంబం17 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పిచ్చి మొక్కలు పెరిగి విష సర్పాలు తరచుగా కనిపిస్తుండడంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో పాటూరు నీటి పారుదల సంఘం అధ్యక్షుడు ఆదాల శివారెడ్డి తన సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి పాఠశాల క్రీడా మైదానాన్ని పరిశుభ్రం చేయించారు. క్రీడా మైదానాన్ని శుభ్రం చేయించిన ఆదాల శివారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



## శివనామస్మరణతో మార్మోగిన సిద్దలయ్య కోన



**సైదాపురం, నవంబర్ 17, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని కూతవేటు దూరంలో ఉన్న సిద్దలయ్య కోనలో వెలసి ఉన్న శ్రీ సిద్దేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆ ప్రాంత మంతా శివనామస్మరణతో మార్మోగింది. ఈసందర్భంగా భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో స్వామివార్లకు విశే ష పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ నిర్వా హకు లు దాతల సహకారంతో వచ్చిన భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సైదాపురం గ్రామంలోస్వామివార్లను ఊరేగిం పు తో గ్రామోత్సవం నిర్వహించారు. రాపూరు సీఐ సత్యనారాయణ, ఎస్సై కాంతికుమార్ ఆధ్వర్యం లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఫ్లోరిన్ రహిత నియోజకవర్గం లక్ష్యం : ఎమ్మెల్యే

**వింజమూరు, నవంబర్ 17, ప్రభా తవార్త** ఉదయగిరి నియోజకవర్గం ఫ్లోరిన్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరు మండల పరిధిలోని చాకల కొండ పంచాయతీ పరిధిలోని పోలు నాయుడుపల్లి గ్రామంలో ఎనిమిది లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళలకు బిందెలతో నీటిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 70 మినరల్ వాటర్ ప్లాంట్లను నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్లోరిన్ రహిత నియోజకవర్గంగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామంలో 45 కుటుంబాలు ఉన్నాయని మారుమూల గ్రామమైనందున 8 లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయో గించుకోవాలన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రాలకు లింక్ రోడ్స్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రహదారి వ్యవస్థ బాగుపడితేనే గ్రామాల అభివృద్ధి చెందుతాయి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని, ఇప్పటికే పలు దేశాల నుండి పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నాయకులందరూ సమిష్టిగా కృషి చేసి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, యన్నం రామచంద్రారెడ్డి, కూనల వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఉప్పిరెట్ల విజయలక్ష్మీ, ఉప్పిరెట్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దిండు మహేష్, నారాయణ, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డితో దేందుల చంచయ్య యాదవ్, బి.గోపాల్, తోడందుల నాగరాజు, తల్లపనేని మాలకొండయ్య, గద్దం రమణయ్య, పోలుబోయిన గోపి, మబ్బు వెంకటేశ్వర్లు, మాసునూరి మల్లిఖార్జున, ఎస్‌కె కాశీం, కొండపల్లి వెంకటేశ్వర్లు, బీజేపీ మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, వంశి, తిరుపతి ఆచారి, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శి శేఖర్, వింజమూరు పంచాయతీ కార్యదర్శి రామారావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ, వీఆర్వో, గ్రామ మహిళలు తదితరులు ఉన్నారు.



## లక్ష్య సాధనలో స్పీడ్ పెంచిన మంత్రి నారాయణ

**నెల్లూరు, నవంబర్ 17, ప్రభా తవార్త వైద్యం** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. లక్ష్య సాధనలో స్పీడ్ పెంచిన మంత్రి పీ 4 ద్వారా వీఆర్సీ తరహాలో మరో పదిహేను హైస్కూల్స్‌ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. నెల్లూఉ నగరంలోని 45వ డివిజన్ కర్ణాటక మిట్ట ఎంసీహెచ్‌ఎస్, 6వ డివిజన్ వైవీఎం, 7వ డివిజన్ బీవీఎస్, 9వ డివిజన్ ఎంసీమెచ్‌ఎస్, చిన్న బాలయ్య నగర్ హైస్కూల్స్‌ని మంత్రి నారాయణ సోమవారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. ఆధునీకరణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు భవనాల నిర్మాణం, ప్లే గ్రౌండ్ ఏర్పాటుకు డిజైన్లు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అథోగతిపాలు చేసిందని ధ్వజమెత్తారు. స్కూల్స్‌ని మూసేయటం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. నేను చదివిన వీఆర్, ఒరుగంటి రుక్మిణమ్మ స్కూల్స్‌ని కూడా మూసేశారని మండిపడ్డారు. అయితే యువనేత లోకేష్ సహకారంతో ఇచ్చిన హామీ ప్రకారం వీఆర్సీని అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించామన్నారు. అదే తరహాలో మరో పది హేను హైస్కూల్స్‌ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యాభ్యాసం ఉండేలా చేస్తామన్నారు. వచ్చే ఏడాది జూన్ కల్లా అత్యున్నత ప్రమాణాలతో స్కూల్స్ సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ స్కూల్స్‌లో చదివే పిల్లలకు నారాయణ కాంపిటీటివ్ మెటీరియల్ ఇస్తామని చెప్పారు. అలాగే నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ కూడా ఇవ్వమని నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డిని ఆదేశించామన్నారు. స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చిన దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల కమీషనర్ నందన్‌తో పాటు నగర అధ్యక్షుడు మామిడాల మధు, 45వ డివిజన్ అధ్యక్షుడు సుజనా కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి, కో క్లస్టర్ రవి, 6వ డివిజన్ అధ్యక్షుడు కొండప్రవీన్, శంకర్, కో క్లస్టర్ అన్నపూర్ణ, జనరల్ సెక్రటరీ సాయి కుమార్, వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మీ, 7వ డివిజన్ కార్పొరేటర్ మాల్యాద్రి, డివిజన్ ఇన్‌చార్జి సాగర్, యూనిట్ ఇన్‌చార్జి, వేణు గోపాల్‌రెడ్డి, 9వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి బాలాజీ, ప్రెసిడెంట్ పాకాల పెంచలయ్య, యూనిట్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫైర్‌స్టేషన్ భూమి పూజ పనులు పరిశీలించిన చైర్‌పర్సన్

**బుచ్చి నవంబర్ 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటిలోని మలిదేవి కాలువ పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఫైర్ స్టేషన్ యొక్క భూమి పూజ, మరియు శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం యొక్క పనులను జిల్లా అగ్నిమాకప అధికారులతో కలిసి మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి పర్యవేక్షించారు చైర్‌పర్సన్‌తో పాటువైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి, వి. శ్రీనివాసు లురెడ్డి,టిడిపి నాయకులు మోర్ల మురళీ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా కార్తీక వన భోజనాలు

**కాశీవిశ్వేశ్వరస్వామికి రుద్రాభిషేక యజ్ఞం ఆర్యవైశ్య కార్తీక వన భోజనాలు**



**సంగం నవంబర్ 17 ప్రభాతవార్త** సం గం తిరమన కొండ శ్రీరాజరాజేశ్వరీ దేవి జ్ఞానపీఠంలో కార్తీక సోమవారం సందర్బంగా సంగం మండలంలోని ఆర్య వైశ్యుల ఆద్వర్యంలో శ్రీకాశీవిశ్వనాథ స్వామి వారికి రుద్రాభిషేకం,అమ్మవారికి శ్రీలలితా సహస్రనామ పారాయణ రుద్ర యజ్ఞం నిర్వహించారు. స్వామి వారికి అష్టోత్తర పూజా అనంతరం కోటి వత్తులదీపోత్సవం నిర్వహించారు. రాజరాజేశ్వ రా నంద స్వామివారికి గురుపూజ అనంతరం ఆర్యవైశ్యుల పెద్దలకు ఆశీర్వచనం తీర్ధప్రసాదాలు అందజేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగాఅమ్మ భగవాన్ ఆధ్యాత్మిక సంస్థ తరపున భక్తులు లక్ష్మీ కలశ స్థాపన చేసి 108 దీప జ్యోతులు వెలిగించారు.పూజ అనంతరం పీఠాదిపతులు శ్రీరాజరాజేశ్వరానందస్వామి మాట్లాడుతు భారతదేశములో మహర్షులు తపస్సు చేసిన స్థలాలు దైత క్షేత్రాలుగా విరాజిల్లు చున్నవని ప్రజలు పుణ్యక్షేత్రాలు దర్శించి ధ్యానజ్ఞాన ప్రాణాయామము ద్వారా సంసార బంధముల నుండి ఆత్మజ్ఞాన ముపైపు జీవితం గడపాలని సూచించారు.




## ఎపిలెప్సీ(మూర్ఛ): అపోహల నుండి అవగాహన వైపు

**మెడికవర్ హాస్పి టల్స్ వైద్యులు**

**డాక్టర్ బాలఖా సీమ్**



**నెల్లూరు, నవంబర్ 17, ప్రభా తవార్త వైద్యం** మెదడు ఆరోగ్యం,మూర్ఛ వ్యాధిని నియంత్రిం చ డం అవగాహన తోనే సాధ్యం అంటున్నారు. నెల్లూరు మెడికవర్ హాస్పి టల్స్‌వైద్యులు డాక్టర్ బాలఖా సీమ్ మెదడు అనేది మానవ శరీరంలో అ త్యంత క్లిష్టమైన అవయవం. ఇదిమన ప్రతి కదలిక, ఆలోచన,భావోద్వేగానికి మూలం.అయితే, ఈ సంక్లిష్ట వ్యవస్థలో ఏర్పడే చిన్నపాటి అసమతౌ ల్యం కూడా జీవి తాన్ని ప్రభావితం చేయవచ్చు. అటువంటి నాడీ సంబంధిత వ్యాధులలో ఒకటి ఎపిలెప్సీ (మూర్ఛ వ్యాధి). ఈ వ్యాధిపై సమా జంలో నెలకొన్న అపోహలను తొలగించి, సరైన అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం.ఎపిలెప్సీ అనేది మెదడులోని నాడీ కణాలలో (న్యూరాన్స్) ఏర్పడే అసాధారణమైన విద్యుత్ చర్యల వల్ల సంభవించే దీర్ఘకాలిక నాడీ వ్యాధి.సాధారణంగా, మెదడులోని కణాలు నియంత్రిత పద్ధతిలో విద్యుత్ సంకేతాలను పంపుతాయి. మూర్ఛ వచ్చినప్పుడు, ఈ విద్యుత్ చర్యలు అకస్మాత్తుగా అనియంత్రితంగా మారిపోతాయి. దీని ఫలితంగా వ్యక్తిలోఅనేకరకాల లక్షణాలుకనిపిస్తాయి,వీటిని మూర్ఛ లేదా ఫిట్స్ అనిఅంటారు.లక్షణాలు,ం కాలు మూర్ఛ లక్షణాలు మెదడులోని ఏ భాగం ప్రభావితమైందనే దానిపై ఆధారపడి ఉంటాయి.

**సాధారణంగా కనిపించే లక్షణాలు:** శరీర కండరాలు అకస్మాత్తుగా బిగుసుకుపోవడం లేదా తడుపులు చూపడం.తాత్కాలికంగా స్పృహ కోల్పోవడం (అపస్మారక స్థితి).తదేకంగా ఒకే వైపు చూడటం (Staring spell).చిన్నపాటి కదలికలు లేదా అయోమయ స్థితి.కొన్నిసార్లు, ఇది కేవలం కొన్ని సెకన్ల పాటు మాత్రమే ఉండి, బయటి వారికి గుర్తించలేని విధంగా కూడా ఉండవచ్చు.ఎపిలెప్సీ అనేది భయపడాల్సిన వ్యాధి కాదు. ఆధునిక వైద్యం ద్వారా దీనిని చాలా వరకు సమర్థవంతంగా నియంత్రించవచ్చు.

**డా.డి.బాలఖాసీమ్ MBBS, MD (Neurology) గారు మాట్లాడుతూ** ఎపిలెప్సీపై సమాజంలో ఉన్న అపోహలను ముందుగా తొలగించాలి. ఇది కేవలం ఒక రకమైన విద్యుత్ సంకే తాల లోపం మాత్రమే.సకాలంలో,వ్యక్తిగతీ కరించినచికిత్స (Personalized Treatmeng) తీసుకుంటే,దాదాపు 70 % మంది రోగులు మూర్ఛలు లేకుండా సాధారణ, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగల రు. చికిత్సను మధ్యలో ఆపకుండా, వైద్య పర్యవేక్షణలో ఉండటమే విజయానికి కీల కం." అని అన్నారు

**డా. డి.బాల ఖాసీమ్ ఔషధ చికిత్స:** క్రమం తప్పకుండా న్యూరాలజిస్ట్ సూచించిన యాంటీఎపిలెప్టిక్ డ్రగ్స్ (తినిద్భ్) వాడటం చికిత్సలో ప్రధాన భాగం.

**జీవనశైలి మార్పులు:** క్రమబద్ధమైన నిద్ర, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, మద్యపానం ధూమపానం మానడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చికిత్సకు తోడ్పడతాయి.

**వైద్య పర్యవేక్షణ:** తరచుగా వైద్యుడిని సంప్రదించి, చికిత్సలో మార్పులు అవసరమైతే వాటిని పాటించడం ముఖ్యం. ఎపిలెప్సీపై ఉన్న అపోహలను వీడి, ఇది కేవలం ఒక నాడీ సంబంధిత ఆరోగ్య సమస్య మాత్రమేనని గుర్తించాలి. సరైన అవగాహన, కుటుంబ సభ్యులుసమాజంయొక్క మద్దతు, నిరంతర వైద్య చికిత్సద్వారా ఎపిలెప్సీ ఉన్న వ్యక్తులు కూడా ఆరోగ్యకరమైన ఉత్పాదక జీవితాన్ని గడపవచ్చు.

## రెడ్ క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**కావలి, నవంబర్ 17,ప్రభాతవార్త:** కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న క్యాన్సర్ నివారణ కేంద్రంకు కావలి మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గాదంశెట్టి మధుసూదనరావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఆయన తన కుమారుడు వెంకట సాయి సత్య శ్రీ రాజ్ జన్మదినం సందర్భంగా సోమవారం కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ మాట్లాడారు కావలిలో రెడ్ క్రాస్ నిర్మిస్తున్న కాన్సర్ నిర్ధారణ మరియు నివారణ కేంద్రంకు తమ ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు గాదంశెట్టి మధుసూదనరావు భూరి విరాళం అందించడం అభినందనీయం అని తెలియజేశారు.కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం నిర్మాణానికి ప్రముఖ ప్రవాస భారతీయుడు కనమర్లపూడి కోటేశ్వరరావు 25 లక్షల విరాళం ఇవ్వగా క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి బచ్చు వీరాస్వామి15 లక్షల విరాళం అంద జేశారని, ప్రముఖ వైద్యులు డాక్టర్ మంచికంటి రామస్వామితో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు రెడ్ క్రాస్‌కు విరాళాలు అందజేశారని తెలియజేశారు.ధార్మిక,సేవా కార్యక్రమాలకు ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందు ఉంటారని రెడ్ క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చి తగు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.గాదంశెట్టి మధుసూదనరావు,వెంకట శైలజ దంపతులు రెడ్ క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావుకు విరాళం అందజేయగా,వారిని వారి కుమారుడు సత్యశ్రీరాజ్, చరిత దంపతులను రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు సత్కరించారు.ఈ సందర్భంగా సత్యశ్రీరాజ్ రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ హరినారప రెడ్డి, సభ్యులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎ.రమేష్ రెడ్డి, ప్రముఖ రొటేరియన్లు నల్లూరి రవికుమార్,వెంకట సుబ్బయ్య,సురేష్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, నెల్లూరు రెడ్ క్రాస్ కాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ కలికి శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సర్కారీ భూమిపై రియల్ ఎస్టేట్ మాఫియా దృష్టి

**తోటపల్లి గూడూరు, నవంబర్ 17 ప్రభాతవార్త:** మండలంలోని ఈదూరు-1 రెవెన్యూ పరిధికి చెందిన సర్వే నం. 421 లో ప్రభుత్వ అధీనంలో ఉన్న 3 ఎకరాలు 65 సెంట్ల విలువైన భూభాగంపై రియల్ ఎస్టేట్ మాఫియా అతి లోభపూరిత దృష్టిపెట్టిందని మల్లికార్జునపురం గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారవర్గాల సహకారంతో హద్దులు, మ్యాపులు వక్రీకరించి సర్కారీ భూమిని అక్రమంగా స్వంత ఆస్తిగా మార్చుకునే యత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రీవెన్స్ డే సందర్భంగా తాసిల్దార్ సుధీర్ కి మల్లికార్జునపురం గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నిరుపేదల ఆశ్రయంగా నిలవాల్సిన ప్రభుత్వ భూమిని దోపిడీ చేయడం తీవ్ర అన్యాయం. ఎస్సీ-ఎస్టీ వర్గాలకు గృహనిర్మాణానికి కేటాయిం చాలని భావించిన స్థలానికే కొందరు ఆక్రమదారులు కన్నేశారంటే ఇది భూకబ్జాలోకానికి చల్లని నీరు పోసినట్టేనని. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు. వినతిని స్వీకరించిన తాసిల్దార్ సుధీర్ గ్రామస్థులకు హామీ ఇస్తూ,మంగళవారం స్వయంగా దర్యాప్తు జరిపి, భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు చేసే ఏవైనా ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకుంటామని. ప్రభుత్వ భూమి రక్షణ విషయంలో ఏ మాత్రం రాజీపడము" అని స్పష్టం చేశారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం,ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తిగత సంపాదనలా భావించడం నిత్యకృత్యంగా మారింది. నిరుపేదలకు ఇవ్వాల్సిన స్థలానికే కబ్జా పెడుతుండటంతో గ్రామంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది" అని వారు వాపోయారు.



## ప్రజా సమస్యల పరిష్కారంపై చర్యలు: తహసీల్దార్

**సైదాపురం, నవంబర్ 17, ప్రభాతవార్త** మండలంలో ఉన్న రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుండి ఆమె అర్జీలు స్వీకరించారు. గ్రామాల్లోని దారి సమస్యలు, భూ సమస్యలు, పలు రెవెన్యూ సమస్యలపై అర్జీలు రావడం జరిగిందని వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు.



## వెంకయ్య స్వామి ఆశీస్సులు ప్రజలకు మెండుగా ఉండాలి

**- వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న సోమిరెడ్డి**

**వెంకటాచలం నవంబర్ 17 ప్రభాతవార్త:** భగవాన్ వెంకయ్య స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు మెండుగా ఉండాలని సర్వే పల్లి శాసన సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గొలగమూడిలో నిర్వహించిన వన భోజ కార్యక్రమంలో సోమిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొలగమూడి భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ విద్య వైద్య రంగానికి పెద్ద పేట వేయడం జరుగు తుందన్నారు. ఈవోగా బాల సుబ్రమణ్యం బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అంచెలంచెలుగా తిరుమల తరహాలో దేవాలయాన్ని అభివృద్ధి చేశారన్నారు. వెంకయ్య స్వామి ఆలయంలో సోమిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో బాలసుబ్రమణ్యం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని శాలువతో సన్మానించి తీర్థప్ర సాదాలు అందజేశాడు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధారెడ్డి కుంకాల నాగేంద్రప్రసాద్, బొమ్మి సురేంద్ర, మండలంలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

